జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట







ఆదివారం, మార్చి 15, 2026 పేజీలు: 9

# గ్యాస్ సిలిండర్ల కొరత లేదు

- మహబూబ్‌నగర్ కలెక్టర్ ఖుష్బూ గుప్తా
- బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు
- ప్రత్యేక తనిఖీల్లో 41 సిలిండర్లు స్వాధీనం



**మహబూబ్‌నగర్, మార్చి 14**
**( ప్రజా జ్యోతి బ్యూరో )**

జిల్లాలో గృహ అవసరాలకు ఉపయోగించే ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. గ్యాస్ సరఫరా పరిస్థితిపైసమీక్షించేందుకు శనివారం వెబెక్స్ ద్వారా డిస్ట్రిక్ట్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో గ్యాస్ సరఫరా పర్యవేక్షణ కోసం డిస్ట్రిక్ట్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, జిల్లా పౌర సరఫరాల అధికారి కన్వీనర్‌గా వ్యవహరిస్తుండగా

- మిగతా 2లో..

## ఎల్పీజీ గ్యాస్‌ను కృత్రిమ కొరత సృష్టిస్తే
# కఠిన చర్యలు




- ఎల్పిజి సిలిండర్ల పంపిణీని నిశితంగా పర్యవేక్షిస్తాం
- నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్సులు రద్దు చేస్తాం
- జిల్లాలో గృహ అవసరాలకు ఎలాంటి కొరత లేదు
- విపత్కర పరిస్థితులలో సేవా భావంతో పనిచేయండి
- కలెక్టర్ బాదావత్ సంతోష్

# ఆరేళ్లుగా మరమ్మతులు చేయరా

- అధికారులపై మంత్రి జూపల్లి ఆగ్రహం
- నాగర్లబండ వద్ద తెగిపోయిన బీమా కాలువను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**కొల్లాపూర్ మార్చి 14 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ నియోజక వర్గంవీపనగండ్ల మండలం పరిధిలో ఉన్న రాజీవ్ బీమా లిఫ్ట్ ఇరిగేషన్ ప్యాకేజీ-16 ప్రధాన కాలువ తెగిపోయి ఆరేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ మరమ్మతులు చేపట్టకపోవడంపై పర్యాటక,సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం రోజు వీపనగండ్ల మండలం నాగర్లబండ తండా శివారులో కాలువకు ఏర్పడిన గండిని క్షేత్రస్థాయిలో పరిశీలించి,

- మిగతా 2లో..

## కోటకొండ చేనేత క్లస్టర్ అభివృద్ధికి
# తోడ్పడతాను
## ఎంపీ డీకే అరుణ




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 14 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలోని చేనేత క్లస్టర్ అభివృద్ధికి కృషి చేస్తాన ని అన్నారు ఎంపీ డీకే అరుణ , శనివారం కోటకొండ గ్రామంలోని ప్రగతి చేనేత సహకారం సంఘం లిమిటెడ్ కోటకొండ ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు సంబంధించిన మగ్గాలకు సంబంధించిన పరికరాలను అందజేయడానికి ముఖ్యఅతిథిగా

- మిగతా 2లో..

# గ్యాస్ సిలిండర్ల కొరత లేదు

జిల్లా ఎస్పీ, రెవెన్యూ అదనపు కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా రవాణా అధికారి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి, ఎస్సి, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు సభ్యులుగా ఉన్నారు.

జిల్లాలో గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, సిలిండర్ల సరఫరా యథావిధిగా కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు డిస్ట్రిబ్యూటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలకు గ్యాస్ సరఫరాలో అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. క్షేత్ర స్థాయి సిబ్బందితో సమావేశాలు నిర్వహించి అవసరానికి అనుగుణంగా గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు.

పోలీస్ మరియు పౌర సరఫరాల శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. గృహ వినియోగ సిలిండర్లను కమర్షియల్ అవసరాలకు వినియోగిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

జిల్లా ఎస్పీ జానకి మాట్లాడుతూ పోలీస్ శాఖ చేపట్టిన తనిఖీల్లో ఇప్పటికే 28 సిలిండర్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

కొనసాగుతున్న తనిఖీలు

శనివారం మహబూబ్‌నగర్ పట్టణం, జడ్చర్ల, దేవరకద్ర ప్రాంతాల్లో పౌర సరఫరాల శాఖ మరియు పోలీస్ అధికారులు సంయుక్తంగా నాలుగు బృందాలుగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో వాణిజ్య వినియోగానికి ఉపయోగిస్తున్న 41 డొమెస్టిక్ సిలిండర్లను స్వాధీనం చేసుకుని 32 కేసులు నమోదు చేసినట్లు పౌర సరఫరాల శాఖ అధికారులు వెల్లడించారు.

## కోటకొండ చేనేత క్లస్టర్ అభివృద్ధికి

# తోడ్పడతాను




విచ్చేసిన ఎంపీడీకే అరుణ మాట్లాడుతూ నారాయణపేట గద్వాల్ కోటకొండ చేనేత కార్మికులకు కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అవన్నీ చేనేత కార్మికులు లబ్ధి పొందాలని చేనేత కార్మికులకు సూచించారు, ముఖ్యంగా నారాయణపేట కోటకొండ పట్టుచీరలకు పేరుగాంచిందని ఎంతో నైపుణ్యం కలిగిన చేనేత కార్మికులు కలిగి ఉన్న ప్రాంతం వారికి ఎప్పుడూ సాయం చేయడానికి ముందు ఉంటానని చేనేత కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు, కేంద్ర ప్రభుత్వ పథకాలు చేనేత కార్మికులు లబ్ధి చేకూర్చే బాధ్యత అధికారులు చూడాలని సూచించారు, కార్యక్రమంలో

ప్రగతి చేనేత సహకార సంఘం అధ్యక్షుడు వా. నరసింహులు, కార్యదర్శి జి భాస్కర్, గ్రామ సర్పంచ్ వెంకట్రాములు గౌడ్, ఉప సర్పంచ్ చెన్నప్ప యాదవ్, చేనేత ఏడి బాబురావు, డి ఓ రాజేష్, ఏడిఓ విజయ్ కుమార్, చేనేత సహకార సంఘం జిల్లా అధ్యక్షులు పడకుల శ్రీనివాస్, బిజెపి ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి కెంచ్ శ్రీనివాస్

పెద్ద ఎత్తున చేనేత కార్మికులు పాల్గొన్నారు,



# ఎల్పీజీ గ్యాస్‌ను కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**నాగర్ కర్నూల్ మార్చ్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**

జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే వంటగ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటారని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హెచ్చరించారు.

శనివారం కలెక్టరేట్లో గ్యాస్ సరఫరా పరిస్థితిపై అదనపు కలెక్టర్ అమరేందర్ తో కలిసి గ్యాస్ ఏజెన్సీల డీలర్లు, గ్యాస్ కంపెనీల సేల్స్ ఆఫీసర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులు, డీటీలతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.ఇలాంటి విపత్కర పరిస్థితుల్లోనే సేవా భావంతో పని చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంటుందని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. జిల్లాలోని 17 గ్యాస్ ఏజెన్సీల ద్వారా రోజువారి పంపిణీ ప్రక్రియ,నిలువలు తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో ఎల్పీజీ డీలర్ల దగ్గర బుకింగ్ స్టాక్, సరఫరాపై సమావేశంలో సమీక్షించి ప్రతి రోజు రిపోర్ట్ సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లా ప్రజలు ఆందోళన చెందవద్దని, ఎల్పీజీ గ్యాస్కు ఎలాంటి కొరత లేదని తెలిపారు. ఆస్పత్రులు, విద్యా సంస్థలకు చెందిన వసతి గృహాలు, అనాథశరణాలయాలు, వృద్ధాశ్రమాలు వంటి సంస్థలకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో గృహ అవసరాల గ్యాస్ సిలిండర్ వాణిజ్య అవసరాలకు వినియోగించినా, స్టాక్ నిల్వ చేసినా చర్యలు తప్పవని, పౌర సరఫరాల శాఖ అధికారులు, డీటీలు, ఎస్ఐలతో కూడిన ఐదు బృందాలను ఏర్పాటు చేశామని, హోటళ్లు, రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఎల్.పీ.జీ సిలిండర్ల పంపిణీని నిశితంగా పర్యవేక్షిస్తున్నామని అన్నారు.ఎవరైనా కృత్రిమ కొరతను సృష్టించి, బ్లాక్ మార్కెట్లో గ్యాస్ సిలిండర్లను విక్రయిస్తే, నిత్యావసర సరకుల చట్టం, 1955 ప్రకారం.. కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అధికారులు తనిఖీలు ముమ్మరం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న డొమెస్టిక్ సిలిండర్లను వ్యాపార, వాణిజ్య దుకాణాల నుండి స్వాధీనం చేసుకుని వాటి నిర్వాహకులపై కేసులు నమోదు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. హోటళ్ళు, రెస్టారెంట్లలో కమర్షియల్ సిలిండర్ మాత్రమే ఉపయోగించాలని, డొమెస్టిక్ సిలిండర్లను వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అన్ని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూల్స్, గురుకులాలకు, ఆసుపత్రులకు, అంగన్వాడీ కేంద్రాలకు, అనాథశ్రమాలకు ఇండెంట్ లు అందిన వెంటనే జాప్యానికి తావు లేకుండా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయాలని ఏజెన్సీల నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులు, రోగులు, వారి అటెండెంట్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని అన్నారు. ఆసుపత్రులలో ఇన్ పేషంట్ల సంఖ్యకు అనుగుణంగానే సిలిండర్లు ఇండెంట్ పెట్టేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేయాలని డీ.ఎం.హెచ్.ఓ నుఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో గృహ అవసరాల కోసం వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల కొరత ఎంతమాత్రం లేదని అన్నారు. ఆన్లైన్లో బుక్ చేసుకున్న వినియోగదారులకు డెలివరీ జరగాలన్నారు. సిలిండర్ నిర్దేశించిన పరిణామంలో గ్యాస్ సరఫరా చేయాలని, అధికారులు తనిఖీలు నిర్వహించాలని అన్నారు.ఈ సమావేశాన్ని జిల్లాలోని పోలీసు అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారాహాజరయ్యారు ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నరసింహారావు, డిఎం సివిల్ సప్లై రాజేందర్, ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం సంస్థల అధికారులు జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరేళ్లుగా మరమ్మతులు చేయరా



అధికారుల తీరును తప్పుబట్టారు.రంగసముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి సుమారు 76.825 కిలోమీటర్ల మేర నిర్మించిన ఈ కాలువ ద్వారా దాదాపు 16,666 ఎకరాలకు సాగునీరు అందుతున్నట్లు అధికారులు కాగితాల్లో చూపుతున్నారని మంత్రి ధ్వజమెత్తారు. కానీ, వాస్తవానికి 62.25 కిలోమీటర్ల వద్ద 2019, జూలై 23న కాలువ తెగిపోయిందని, అప్పటి నుంచి నేటి వరకు మరమ్మతులు చేయకుండా సాగునీరు అందుతున్నట్లు ప్రభుత్వానికి తప్పుడు నివేదికలు పంపడమేమిటని అధికారులను నిలదీశారు.కాలువ తెగిపోవడంతో చివరి ఆయకట్టు వరకు నీరు అందక తాము తీవ్రంగా నష్టపోతున్నామని స్థానిక రైతులు ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.ఈ పనులను ఈపీసీ ఈ.పి.సి ఒప్పందం కింద చేపట్టిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే రైతులకు ఈ పరిస్థితి వచ్చిందని మంత్రి మండిపడ్డారు. ప్రభుత్వం, కాంట్రాక్టర్ మధ్య కుదిరిన ఒప్పందం ఇంకా ముగియలేదని, పనులు కూడా అధికారికంగా పూర్తి కాలేదని ఆయన స్పష్టం చేశారు. అందువల్ల కాలువ మరమ్మతులు సహా మిగిలిన పనులన్నింటికీ కాంట్రాక్టరుదే పూర్తి బాధ్యత అని తేల్చిచెప్పారు. తక్షణమే కాలువ గండిని పూడ్చి, మిగిలిన కాలువలు, మైనర్లు, సబ్ మైనర్ పనులను పూర్తి చేసి చివరి ఎకరా వరకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులకు సాగునీరు అందించే విషయంలో ఎలాంటి అలసత్వం వహించినా సహించేది లేదని మంత్రి హెచ్చరించారు.



# పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి






**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 14 (ప్రజా జ్యోతి)** జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా సజావుగా జరిగేలా చూడాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం పదో తరగతి పరీక్షలు ప్రారంభం కాగా జిల్లా కేంద్రంలోని లిటిల్ స్టార్, బ్రిలియంట్ హై స్కూల్ లోని పదో తరగతి పరీక్షా కేంద్రాలను రెవెన్యూ అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లోకి వెళ్ళి పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలైన తాగునీరు, ప్రథమ చికిత్స మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మూత్ర శాలలు, మరుగుదొడ్లు, తరగతి గదుల్లో వెంటిలేషన్ తదితర ఏర్పాట్లు ఉండాలన్నారు. ఎక్కడా ఎలాంటి చిన్న పొరపాట్లకు అవకాశం లేకుండా విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు న్యాయమైన జీతాలు ఇవ్వాలి

### - చట్టం ప్రకారం వేతనాలు అమలు చేయకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు
### --ఏ.ఐ.ఏం.ఎస్.సి హెచ్చరిక



**మహబూబ్‌నగర్, మార్చి 14 ( ప్రజా జ్యోతి బ్యూరో )** దేశవ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఉపాధ్యాయులకు రికగ్నైజ్డ్ ప్రయివేట్ స్కూల్స్ ఎంప్లాయీస్ (రేగులేషన్ ఆఫ్ సాలరీస్) యాక్ట్, 1993 (యాక్ట్ నం.12 ఆఫ్ 1993) ప్రకారం జీతాలు చెల్లించడం తప్పనిసరి అని అల్ ఇండియా మైనారిటీ స్టూడెంట్స్ కౌన్సిల్ (ఏ.ఐ.ఏం.ఎస్.సి) వ్యవస్థాపకుడు ఎం.డి. ఖాజా పేర్కొన్నారు. ప్రస్తుతం అనేక ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు చాలా తక్కువ వేతనాలు చెల్లిస్తూ, చట్టం మరియు ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న యాజమాన్యాల వైఖరి తీవ్రంగా ఖండించదగినదని ఆయన తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయుల కృషికి తగిన గౌరవం ఇవ్వకుండా, చట్టాలను ఉల్లంఘిస్తూ దోపిడీ చేయడం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. అందువల్ల దేశంలోని అన్ని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు యాక్ట్ నం 12 ఆఫ్ 1993 ప్రకారం ఉపాధ్యాయులకు తగిన జీతాలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉపాధ్యాయ సంఘాలు కలిసి దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు, నిరసనలు చేపట్టి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# పదవ తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### - పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



మహబూబ్‌నగర్, మార్చి 14 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైన సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎం.జి. రోడ్డులో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్, పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. తాగునీరు, ప్రథమ చికిత్స మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, తరగతి గదుల్లో సరైన వెంటిలేషన్ వంటి సౌకర్యాలు సమృద్ధిగా కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ఎక్కడా ఎలాంటి చిన్న పొరపాట్లకు అవకాశం లేకుండా విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అంతకుముందు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ప్రశ్నాపత్రాల పంపిణీ ప్రక్రియను కూడా అదనపు కలెక్టర్ పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# సి.సి రోడ్లతో అభివృద్ధి దిశగా అడుగులు



**అలంపూర్ డివిజన్ ఇటిక్యాల మండలం (ప్రజా జ్యోతి) మార్చి 14:** ఇటిక్యాల మండలం మునగాల గ్రామంలో సిసి రోడ్లతో గ్రామ అభివృద్ధి దిశగా అడుగులు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి ఎస్.ఏ. సంపత్ కుమార్ ఆదేశాల మేరకు మునగాల గ్రామంలో శనివారం భూమి పూజ చేసి సి.సి.రోడ్ల పనులను ప్రారంభం చేసిన గ్రామ సర్పంచ్ కొప్పుల ప్రభాకర్ రెడ్డ. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సినియర్ నాయకులు కొప్పుల సూర్యకాంత రెడ్డి, భాస్కర్ రెడ్డి,ఎండీ. ఇబ్రహీం,తెలుగు రాముడు,తదితరులు పాల్గొన్నారు.

# 10వ,తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



గద్వాల మార్చి 14(ప్రజా జ్యోతి ప్రతినిధి):పదో తరగతి వార్షిక పరీక్షలను విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రారంభమైన నేపథ్యంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కేంద్రంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు,సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షణ నిర్వహించాలని,విద్యార్థులు ఇన్విజిలేటర్లు,ఇతర ఎవరూ కూడా పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్స్ తీసుకురాకుండా కట్టుదిట్టంగా తనిఖీలు చేయాలన్నారు.వేసవి కారణంగా విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు,ఫ్యాన్లు వెలుతురు ఉండేలా చూడాలని,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అధికారిని విజయలక్ష్మి,జిల్లా పరీక్షల సమన్వయకర్త శ్రీనివాసులు, ఇతర అధికారులు, పాల్గొన్నారు.



# అక్రమ సిలిండర్లు ఏర్పాటు చేసుకుంటే వాటిని సీజ్ చేయడం జరుగుతుంది

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 14 (ప్రజా జ్యోతి)** అక్రమంగా సిలిండర్లు ఏర్పాటు చేసుకుంటే వాటిని సీజ్ చేయడం జరుగుతుందని సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నారాయణపేట లోని హోటళ్లపై ఎన్ఫోర్స్మెంట్ డీటీతో కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించి 14 గృహ ఎల్పిజి సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వాటిని భద్రంగా ఉంచడానికి గురు కృప భారత్ గ్యాస్ ఏజెన్సీకి అప్పగించినట్లు ఆయన తెలిపారు. హోటల్ ఇతర వ్యాపార సముదాయాలలో అక్రమంగా సిలిండర్లను వాడుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.



# అమెరికాతో మోడీ చేసుకున్న వాణిజ్య ఒప్పందం దేశ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే ట్రేడ్ డీల్ రద్దు చేయాలి

## ఏఐపీకేఎంఎస్ డిమాండ్




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 14( ప్రజా జ్యోతి)**
ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ప్రథమ మహాసభలు మార్చి 24, 25న కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని , నారాయణపేట జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్లో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం కృష్ణ,రాష్ట్ర కార్యదర్శి బి రాము, రాష్ట్ర జిల్లా అధ్యక్షుడు సలీమ్ ఉపాధ్యక్షుడు వై. చెన్నప్ప జి. వెంకట్రాములు కార్యదర్శి ప్రశాంత్,ఈ మహాసభల ప్రచార గోడపత్రికను , కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎం. కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి మహాసభలు కామారెడ్డి జరగనున్నాయని అందుకు తెలంగాణ సాయిధ రైతాంగ ఉద్యమంలో ప్రధాన భూమికను పోషించిన భూమిలేని వ్యవసాయ కూలీలు, ( వ్యవసాయ కార్మికులు) భూస్వాముల జమిందార్ల, ప్రభుత్వ భూములు దున్నే వాడికి భూమిసాగు నినాదంతో భూములు చేసుకున్నారు అనుభవించారు. 1960,86 సంవత్సరాలుగా భూసంస్కరణ చట్టం అమలు చట్టం అనేకమార్లు సవరిస్తూ 40 కోట్ల ఎకరాల భూమిలో 73 లక్షల 75000 మిగులు భూమిఉన్నట్లు ప్రకటించారు వచ్చింది. భూపంపకాల భూములు సాగు చేసుకుంటున్న వారిని భేదః చేయడంతో రైతులు కూలీలుగా మారిపోయారు రద్దు వల్ల భూస్వాములు భూముల అమ్ముకోవడం కాలక్రమమైన వ్యవసాయం మార్పులు వచ్చి వ్యవసాయాలకు కూలీల సంఖ్య పెరిగింది అన్ని రకాల భూములను వ్యవసాయ కూలీలకే పంచాలి. అనీ డిమాండ్ చేశారు దివాలా తీసిన రైతాంగం కోట్లాది పేద మధ్యతరగతి రైతులు రైతు కూలీలుగా మారారు. దేశంలో 14 కోట్ల మంది వ్యవసాయ కూలీలు ఉన్నారన్నారు రాష్ట్రంలో 60 లక్షల మంది వ్యవసాయ కార్మికులు ఉండగా పనులు దొరకక వలస బాట పట్టి ఎంతోమంది ఉపాధికై ఇతర పనులకు వెళ్లారు. వ్యవసాయ కార్మికులకు అతీగతి లేని విధంగా తయారయింది కాబట్టే వ్యవసాయ కార్మికులు తమ సమస్యల కోసం వేరుగా ఉద్యమించాలని అందుకు రాష్ట్ర మహాసభలు దిశా నిర్దేశం కానున్నాయని తెలిపారు. ఈ మాసభలకు ముఖ్య అతిథులుగా గుమ్మడి నరసయ్య మాజీ ఎమ్మెల్యే, పి. రంగారావు ,పాపారావు, కేజీ రామచందర్లు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర మహాసభలకు తరలి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు రాష్ట్ర జిల్లా సహాయ కార్యదర్శి హాజీ మలంగ్ కనక రాయుడు,పి వై ఎల్ నాయకులు రామకృష్ణ, ప్రసాదు రాము లో పాల్గొన్నారు

# పేట జిల్లాలో సిలిండర్లకు కొరత లేదు

**-గృహావసరాలకు, విద్యాలయాలు, ఆసుపత్రులకు ఎల్. పీ.జీ సరఫరాలో లోటు రానివ్వం.**
**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి.**




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 14 (ప్రజా జ్యోతి)**
నారాయణపేట జిల్లాలో గృహ అవసరాలకు, విద్యాలయాలు, ఆసుపత్రులకు అవసరమైన ఎల్.పీ.జీ. సిలిండర్ల సమస్య లేదని, అవసరమైన మేర సరఫరా చేసేందుకు పగడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సిలిండర్లకు కొరత లేదని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనుతో కలిసి గ్యాస్ ఏజెన్సీ ల డీలర్ లు,గ్యాస్ కంపెనీల సేల్స్ ఆఫీసర్ లు,పౌర సరఫరాల శాఖ అధికారులతో ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఎల్.పి.జి డీలర్ ల దగ్గర బుకింగ్ స్టాక్,సరఫరా పై ప్రతి రోజు రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించారు.జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని ఈ సందర్భంగా సమావేశంలో ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారులు వివరించారు..అమెరికా-ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో చమురు, ఎల్పీజీ గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని, జిల్లా ప్రజలు ఆందోళన చెందవద్దని అదనపు కలెక్టర్ సూచించారు. ఎల్.పి.జి గ్యాస్ కు ఎలాంటి కొరత లేదని, అదేవిధంగా ఆసుపత్రులు, విద్యాసంస్థలకు చెందిన వసతి గృహాలు, అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాలు వంటి సంస్థలకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు సరఫరా చేయాలని ఆదేశించారు.జిల్లాలో గృహ అవసరాల గ్యాస్ సిలిండర్ వాణిజ్య అవసరాలకు వినియోగించినా.. స్టాక్ నిల్వ చేసినా ..చర్యలు తప్పవని హెచ్చరించారు. పౌర సరఫరాల శాఖ అధికారులు, డి.టి.లు,ఎస్. ఐ తో కూడిన 5 టీమ్ లు ఏర్పాటు చేసినట్లు , ఆ బృందం హోటళ్ళు,రెస్టారెంట్ లు తనిఖీలు చేస్తారని ఆయన తెలిపారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే వంట గ్యాస్ సిలిండర్ లు వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటారని తేల్చి చెప్పారు.
పౌర సరఫరాల శాఖ ఏర్పాటు చేసిన టీమ్ లు హోటళ్ళు,రెస్టారెంట్ లు తనిఖీ చేసిన సమయంలో గృహ వసరాలకు వాడే ఎల్.పి.జి.గ్యాస్ సిలిండర్ లను వాణిజ్య అవసరాలకు వినియోగించినట్లు నిర్ధారణ అయితే వారిపై నిత్యావసర వస్తువుల చట్టం కింద 31 6 ఏ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కాగా ఆన్ లైన్ లో బుక్ చేసుకున్న వినియోగదారులకు డెలివరీ జరగాలని,డెలివరీ బాయ్ లు సిలిండర్లను డైవర్ట్ చేయకుండా డీలర్ లు వారికి ఆదేశాలు ఇవ్వాలన్నారు. గ్యాస్ సిలిండర్ నిర్దేశించిన పరిణామంలో గ్యాస్ సరఫరా చేయాలని,తూనికల కొలతల అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి బాల్ రాజ్ , పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ సైదులు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ , మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎం.ఏ. రషీద్, డీలర్లు భీమయ్యగౌడ్, శాంత్ కుమార్, అశోక్, ఉదయ్, దత్తాత్రేయ, భాస్కర్, శ్రీనివాస్, శాంతయ్య ,ఆయిల్ కార్పొరేషన్ సేల్స్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## 16న ప్రజావాణి కార్యక్రమం రద్దు



గద్వాల మార్చి 14(ప్రజా జ్యోతి):ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈనెల 16న రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 16 నుంచి 18 వరకు ఐడీఓసి లో జనాభా గణనపై అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.తదుపరి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం గురించి ప్రజలకు మళ్ళీ తెలియజేయడం జరుగుతుందని,ఇట్టి విషయం గుర్తించి ప్రజలు అసౌకర్యానికి గురి కాకూడని తెలిపారు.

## ఆసరా గోడ పత్రికల విడుదల




**గద్వాల మార్చి 14(ప్రజా జ్యోతి):**
ఈనెల15న ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అడ్వకేట్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్(ఆసరా)సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన అవగాహన గోడపత్రికలను జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,వినియోగదారులు తమ హక్కుల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని,కల్తీ ఆహారం,నకిలీ ఉత్పత్తులు,అన్యాయ వ్యాపార విధానాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వినియోగదారుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వంతో పాటు సామాజిక సంస్థలు కూడా సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్,ఆసరా జిల్లా అధ్యక్షుడు రంగు భరత్,సంస్థ కార్యదర్శి మహేష్,ఉపాధ్యక్షుడు జగదీష్ పాల్గొన్నారు.

## ఘనంగా జనసేనపార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవం



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 14 (ప్రజా జ్యోతి)**
నారాయణపేట జిల్లా నారాయణపేట నియోజక వర్గ కేంద్రం లో జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన జెండా పతాక ఆవిష్కరణ కార్యక్రమం ను పండగ వాతావరణం లాగా నారాయనపేట జనసైనికులు జరుపుకున్నారు నారాయణపేట ఇంచార్జ్ పవన్ కుమార్ మరియు రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలు పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లడానికి నారాయణపేట జిల్లా కేంద్రం లో మొదటి సారిగా జనసేన పార్టీ కార్యాలయ ప్రారంభించడం జరిగింది అంటే ఇక్కడ ఉన్న మెగా ఫ్యాన్స్ అభిమానులు విష్ణు, పోషల్ సురేష్ పవన్ కళ్యాణ్ అభిమానులు మరియు జనసేన వెంకటేష్ కృష్ణ, అశోక్, రామకృష్ణ ఎంతో కష్టపడి ఒక అడుగు ముందుకు వేసి మెగా అభిమానులను జనసైనికులను ఏకతాటిపైకి తెచ్చి ఈ రోజు ఆవిర్భావ దినోత్సవం ఇంత పెద్ద పండుగలాగా జరగడానికి కారణం అయ్యారు మన అధ్యక్షుల వారు పుష్కర కాలం పాటు ప్రజా సమస్యలపైన పోరాడి ప్రజల మన్ననలను పొంది ఎన్డీయే కూటమి ప్రభుత్వం లో భాగస్వామ్యం అయ్యారు మరియు అదేవిధంగా మనమంతా పార్టీ కోసం కష్టపడి పని చేయాలని మన అధినేత పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను నారాయణపేట జిల్లా వ్యాప్తంగా గడప గడప కు తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో మక్తల్ నియోజక వర్గ నాయకులు రామన్ గౌడ్ గౌడి బాల్ రెడ్డి బాదేపల్లి నరేష్ గౌడ్ పీకే ప్రవీణ్ మరియు నారాయణపేట నియోజవర్గ నాయకులు అశోక్ కుమార్ బల్రామ్ జీతూ పటేల్ రామకృష్ణ కొడంగల్ నియోజవర్గ నాయకులు అరుణ్ కుమార్ గౌడ్ అశోక్ కుమార్ ఆంజనేయులు మరియు జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# పచ్చని చెట్లపై గొడ్డలి వేటు!

-పట్టించుకోని అటవీ శాఖ అధికారులు
-పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయం కూతవేటు దూరంలో చెట్ల కొట్టివేత
-పలుమార్లు వార్తలు వచ్చినా స్పందించని అధికారులు





చిన్నంబావి, మార్చి 14 (ప్రజాజ్యోతి):
మండల కేంద్రంలో అక్రమ కలప రవాణా దందా బహిరంగంగా కొనసాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం స్థానికుల్లో ఆగ్రహం రేకెత్తిస్తోంది. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు సమీపంలో ఉన్న రైస్ మిల్ దగ్గర రహదారి ఇరువైపులా ఉన్న భారీ మహావృక్షాలను నరికివేయడం ఇటీవల వెలుగుచూసింది.స్థానికుల సమాచారం ప్రకారం కొంతమంది దళారులు పెద్ద పెద్ద చెట్లను నరికి అక్రమంగా కలప వ్యాపారం నిర్వహిస్తూ డబ్బులు దండుకుంటున్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే చెట్ల నరికివేత జరిగిన ప్రదేశం తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌కు దగ్గరగా ఉండటంతో అధికారులు తెలిసినా పట్టించుకోలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.తెలంగాణ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ రహదారుల వెంట మొక్కలు నాటేందుకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది. అయితే మరోవైపు అధికారుల నిర్లక్ష్యం కారణంగా పెద్ద పెద్ద మహావృక్షాలు నేలమట్టం అవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వాల్టా చట్టం ప్రకారం ఒక చెట్టు నరికేందుకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. అలాగే నరికిన చెట్టుకు బదులుగా పది మొక్కలు నాటాల్సి ఉంటుంది. కానీ ఈ నిబంధనలను పూర్తిగా పట్టించుకోకుండా చెట్లను నరుకుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.డీసీఎంలలో తరలింపుదాదాపు నాలుగు నుంచి ఐదు భారీ చెట్లను నరికి డీసీఎంలు,ట్రాక్టర్లలో లోడ్ చేసి బహిరంగంగానే తరలిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయం గురించి ప్రశ్నించగా ఫారెస్ట్ అధికారులకు మామూలు ఇచ్చి వ్యాపారం కొనసాగిస్తున్నామని వ్యాపారులు బదులిస్తున్నారని స్థానికులు అంటున్నారు.ఇకనైనా ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమంగా చెట్లు నరికిస్తున్న ఏజెంట్లు, కలప వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని చిన్నంబావి మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఉపాధి హామీ పథకం రక్షణకు ఉద్యమం అవసరం : సంజీవ్ ముదిరాజ్

## - గ్రామాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడి

**మహబూబ్‌నగర్, మార్చి 14 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రక్షించేందుకు ఉద్యమించాల్సిన అవసరం ఉందని మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభల ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశంలో ఆయన అతిథిగా పాల్గొని మాట్లాడారు.గ్రామీణ ఉపాధి హామీ పథకం విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. బీజేపీ పార్టీ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం కల్పించడం అవసరమని తెలిపారు.జూన్ నుండి జూలై వరకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులతో కలిసి గ్రామీణ ప్రాంతాల్లో పర్యటిస్తూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.రైతులపై ఆర్థిక భారం పెంచుతూ, ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరితో వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో



ఆ పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ కొనసాగించేలా ప్రజా ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని సంజీవ్ ముదిరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జన్వీ శ్రీ, సీపీఎం సభాధ్యక్షుడు ఈ రాములు, సీఐటీయూ నాయకుడు కిల్లా గోపాల్, కెవీపీఎస్ నాయకుడు ఎం కుర్మయ్య, మాణిక్యం రాజు, ఆహ్వాన కమిటీ చైర్మన్ డా. మధుసూదన్, 57వ డివిజన్ కార్పొరేటర్ ఎంపీ ప్రవీణ్ కుమార్, 60వ డివిజన్ కార్పొరేటర్ ఉమర్ కొత్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.1.69 లక్షలకు చిన్నంబావి తై బజార్ వేలం

**చిన్నంబావి, మార్చి 14 (ప్రజాజ్యోతి):**
చిన్నంబావి మండల గ్రామ పంచాయతీ పరిధిలోని తై బజార్‌కు సంబంధించిన వేలం పాటను శనివారం నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దివ్యశ్రీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేలంలో పలువురు స్థానిక వ్యాపారులు పాల్గొని పోటాపోటీగా పాట పాడారు.
తీవ్ర పోటీ మధ్య చివరకు చిన్నంబావి గ్రామానికి చెందిన కాకనూరి శివ రూ. 1,69,000లకు తై బజార్ హక్కులను దక్కించుకున్నారు. గత ఏడాది ఇదే బజార్ రూ. 1,15,000లకు వెళ్లగా, ఈసారి ధర గణనీయంగా పెరిగి రూ. 1.69 లక్షలకు చేరడం విశేషం.గ్రామపంచాయతీ నిబంధనల ప్రకారం పారదర్శకంగా వేలం నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ వేలం ద్వారా గ్రామపంచాయతీకి సంవత్సరానికి రూ. 1.69 లక్షల ఆదాయం లభించనుంది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దివ్యశ్రీ, రంజిత్ కుమార్, ఎంపీఓ రామస్వామి, పంచాయతీ కార్యదర్శి రాజబాబు, ఉప సర్పంచ్ బిచ్చన్న, చారకొండ బాబు మధు తదితరులు పాల్గొన్నారు.



# హై టెన్షన్ టవర్ కరెంటు లైన్ వలన పట్టా రైతుల పొలాలు నాశనం



**కొల్లాపూర్ మార్చి 14 ప్రజా జ్యోతి**
పెంట్లవెల్లి మండలం యంగంపల్లి తాండ చివరిలో మధ్యమాన తిమ్మన దగ్గర ఉన్న మల్లేశ్వరం రైతుల భూములలో హై టెన్షన్ టవర్ లైన్ తీగలు పోవడం వలన భూమి సారవంతం తగ్గిపోయి పంట దిగుబడి రాకపోవడం లేదని రైతులు మాల తిరుపాటి కురుమయ్య. వాల్మీకి బోయ చిన్న వెంకటేశ్వర్లు, ప్రభుత్వానికి ఆవేదనలు వ్యక్తం చేశారు. కరెంటు పోల్ స్తంభాలు వైర్లు లేనప్పుడు పంటలు ఎక్కువగా వచ్చేయని రైతులు చెబుతున్నారు ఇప్పుడు ఇక్కడ స్తంభాలు తీగలు వచ్చినందువలన పంటలలో మార్పిడి చేసి రకరకాల పంటలు వేసిన రైతుకు దిగుబడి రాలేకపోతున్నాను పొలాల రైతులు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు. ఏ పంట వేసిన బంగారం లాగా పండే పొలాలను పనిచేసిన హై టెన్షన్ టవర్ లైన్ తీగలు తీగల వలన నష్టపరిహారం కట్టిస్తామని చెప్పి నాలుగు స్తంభాలు ఒకే పొలములో ఉండగా వాటికి కాంట్రాక్టర్లు కట్టించిన నష్టపరిహారము లక్ష రూపాయలు మాత్రమే అది కూడా నాలుగు విడతలుగా రైతులకు అందజేశారు స్తంభాలకు పునాది తీసినప్పుడు ఒక విడత స్తంభాలు ఫిటింగ్ చేసినప్పుడు రెండో విడత కరెంటు వైర్లు లాగినప్పుడు మూడో విడత ప్రకారంగా రైతులకు కట్టించారు. అందులో భాగంగా రైతులకు ఇంకా సక్రమంగా కాంట్రాక్టర్లు ఇస్తామన్న నష్టపరిహారం డబ్బులు కూడా నాటి నుండి నేటి వరకు రైతు ఖాతాలలో చెల్లించలేదని రైతుల ఆవేదనలు వ్యక్తం.





# పరీక్షలకు వెళ్లేందుకు ఎస్ఎస్సి విద్యార్థులకు ఆటో సౌకర్యం కల్పించిన సర్పంచ్

**నర్వ మార్చ్ 14 ప్రజా జ్యోతి**



వేసవి దృశ్య ఎస్ ఎస్ సి విద్యార్థులు పరీక్షలు రాసి తిరిగి రావడానికి ఉచితంగా రెండు ఆటోల సౌకర్యం కల్పించిన లంకాల గ్రామ సర్పంచ్ శివకుమార్ రెడ్డి, ఎస్ఎస్సి బోర్డు పరీక్ష రాసేందుకు విద్యార్థులు ఎండలో కాలినడకన రాకుండా లంకాల గ్రామం నుండి విద్యార్థులు నర్వ గ్రామానికి వచ్చి పరీక్ష కేంద్రాలలో పరీక్షలు రాసి ఊరికి వెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా తన చొరవతో రెండు ఆటోలను కల్పించి విద్యార్థులకు, సహకరించారు ఇందుకుగాను విద్యార్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు

# గ్రామాల్లో శానిటేషన్, ఫాగింగ్ పనులు వేగవంతం

**– ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో 9వ రోజు కార్యక్రమాలు**





మహబూబ్‌నగర్, మార్చి 14 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ మరియు గ్రామీణ ఉపాధి శాఖ ద్వారా శుక్రవారం 9వ రోజు కార్యక్రమాలను జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో పాటు ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల్లో శానిటేషన్ మెరుగుదల, దోమల నివారణ కోసం ఫాగింగ్, నర్సరీల నిర్వహణ పనులను గుర్తించి వాటి సంరక్షణకు చర్యలు చేపట్టారు. జిల్లాలో మొత్తం 16 మండలాల్లో 423 గ్రామపంచాయతీలు ఉండగా, అంతే సంఖ్యలో 423 నర్సరీలు ఉన్నాయి. వీటిలో 354 నర్సరీలలో నిర్వహణ అవసరమైన పనులను గుర్తించి చర్యలు ప్రారంభించారు. జిల్లాలో నిర్వహించిన సర్వేలో మొత్తం 9,082 వీధి కుక్కలను గుర్తించగా, వాటిలో 26 కుక్కలకు స్టెరిలైజేషన్ టీకాలు ఇచ్చారు. అడ్డకల్ మండలంలో 17 గ్రామపంచాయతీలు ఉండగా 17 నర్సరీలు ఉన్నాయి. వాటిలో 4 నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు. బాలానగర్ మండలంలో 37 గ్రామపంచాయతీలు మరియు 37 నర్సరీలు ఉండగా, 7 నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామపంచాయతీల్లో 990 వీధి కుక్కలను గుర్తించారు.

భూత్పూర్ మండలంలో 19 గ్రామపంచాయతీలు, 19 నర్సరీలు ఉండగా వాటిలో 15 నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 591 వీధి కుక్కలను గుర్తించారు. సి.సి.కుంట మండలంలో 18 గ్రామపంచాయతీలు ఉండగా, 18 నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించి పనులు చేపట్టారు. గ్రామాల్లో 460 వీధి కుక్కలను గుర్తించారు.

దేవరకద్ర మండలంలోని 18 గ్రామపంచాయతీలలో డ్రై డే పాటించారు. మండలంలో ఉన్న 18 నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 468 వీధి కుక్కలను గుర్తించారు. కార్యక్రమంలో భాగంగా గుడిబండ గ్రామపంచాయతీలో నర్సరీ పనులు మరియు నీరు పారుదల చర్యలు చేపట్టారు.

గండీడ్ మండలంలో 27 గ్రామపంచాయతీలు ఉండగా, అన్ని 27 నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 680 వీధి కుక్కలను గుర్తించారు. హన్వాడ మండలంలో 35 గ్రామపంచాయతీలలో డ్రై డే పాటించగా, 35 నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 552 వీధి కుక్కలను గుర్తించారు. అందులో 21 కుక్కలకు టీకాలు ఇచ్చారు.

జడ్చర్ల మండలంలో 45 గ్రామపంచాయతీలలో డ్రై డే పాటించారు. మండలంలో ఉన్న 45 నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 1,998 వీధి కుక్కలను గుర్తించారు. కోయిల్‌కొండ మండలంలో 44 గ్రామపంచాయతీలకు గాను 44 నర్సరీలు ఉండగా, వాటిలో 30 నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 389 వీధి కుక్కలను గుర్తించారు.

కౌకుంట్ల మండలంలో 12 గ్రామపంచాయతీలు ఉండగా, అన్ని 12 నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 160 వీధి కుక్కలను గుర్తించారు. మహబూబ్‌నగర్ మండలంలో 24 గ్రామపంచాయతీలు ఉండగా, 24 నర్సరీలలో నిర్వహణ పనులు చేపట్టారు. గ్రామాల్లో 550 వీధి కుక్కలను గుర్తించారు.

మిడ్జిల్ మండలంలో 24 గ్రామపంచాయతీలు, 24 నర్సరీలు ఉండగా వాటన్నిటిలో నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 497 వీధి కుక్కలను గుర్తించారు. మొహమ్మదాబాద్ మండలంలో 22 గ్రామపంచాయతీలలో 22 నర్సరీలలో నిర్వహణ పనులు చేపట్టారు. గ్రామాల్లో 320 వీధి కుక్కలను గుర్తించారు.

మూసాపేట్ మండలంలో 15 గ్రామపంచాయతీలలో 15 నర్సరీలలో నిర్వహణ పనులు చేపట్టారు. గ్రామాల్లో 68 వీధి కుక్కలను గుర్తించారు. నవాబ్‌పేట్ మండలంలో 42 గ్రామపంచాయతీలలో 42 నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 711 వీధి కుక్కలను గుర్తించారు.

రాజాపూర్ మండలంలో 24 గ్రామపంచాయతీలలో 24 నర్సరీలలో నిర్వహణ పనులు చేపట్టగా, గ్రామాల్లో 711 వీధి కుక్కలను గుర్తించారు.

# ఇప్పటి కాలంలో దాదాపు ప్రతి ఇంటి వంటగదిలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ అనివార్యంగా మారిపోయింది

**కొల్లాపూర్ మార్చి 14 ప్రజా జ్యోతి**



ఒకప్పుడు కట్టెల పొయ్యి లేదా స్టవ్‌లపై వంట చేసేవారు కానీ గ్యాస్ సిలిండర్ అందుబాటులోకి వచ్చిన తర్వాత వంట పని చాలా సులభమైంది. ఉదయం టీ నుండి మధ్యాహ్నం భోజనం రాత్రి డిన్నర్ వరకు అన్నీ గ్యాస్‌పైనే ఆధారపడి ఉంటాయి అయితే కొన్నిసార్లు వంట చేస్తున్న సమయంలోనే గ్యాస్ అకస్మాత్తుగా అయిపోవడం వల్ల ఇంటి మహిళలు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ముఖ్యంగా ఇంట్లో అదనపు సిలిండర్ లేకపోతే వంటగది పనులన్నీ ఆగిపోతాయి ఇక ప్రస్తుతం గ్యాస్ రేట్లు పెరగడంతో మన వంటింట్లో ఉన్న గ్యాస్ సిలిండర్ లో ఎంత గ్యాస్ ఉందో తెలుసుకోవడం చాలా అవసరం. గత పది రోజులుగా గ్యాస్ ధరలు సామాన్య ప్రజలకు భారీగా షాక్ ఇచ్చాయి అంతర్జాతీయ ఉత్పత్తుల ధరల ప్రభావంతో చమురు మార్కెటింగ్ కంపెనీలు దేశీయ వంటగ్యాస్ ఎల్పిజి సిలిండర్ ఏసన్న పెంచుతూ మామూలు జనం కొన్ని ఆలోచనలు తగ్గిపోతున్నాయి.గ్రామాలలో ప్రజలకు దగ్గరలో ఉన్న ఫారెస్ట్ అడవిలో కట్టెలు తెచ్చుకొని కట్టెల పొయ్యి మీద వంట చేసుకొని వారి పనులను సులభంగా చేసుకునేవారు, అలాంటివి ఇప్పుడు ఉన్న టెక్నాలజీలో సిలిండర్ల రావడంతో ధరలు ఆకాశం వైపు చూపడంతో మళ్ళీ గ్రామాలలో ప్రజలు పాత పద్ధతిలో కట్టెల పొయ్యి మీద వంట చేసుకునే అలవాటు పడే ఆలోచనలకు గ్రామాలలో మహిళలకు చర్చలుగా మాట్లాడుకుంటున్నారు. కూలి పని చేసుకొని సాయంకాలం ఇంటికి వచ్చిన తర్వాత నిమ్మలంగా కూర్చొని కట్టెల వంట పొయ్యి మీద రకరకాల వంటలు చేసుకునేవారు. ఇప్పుడు స్టవ్ బండ దగ్గర నిలబడి వంట చేయడంతో నడుముల నొప్పులు కీళ్ల నొప్పులు ఎక్కువగా వస్తున్నాయి మహిళలల లోపల చర్చలు, కాబట్టి ఇంట్లో అగ్నిప్రమాదం అప్పట్లో లేకుండే ఇప్పుడు గ్యాస్ సిలిండర్ బండ వంట గదిలో పేలే ప్రమాదాలు కూడా ఎక్కువ జరుగుతున్న విషయం అందరికి తెలిసిందే.నాడు రేపు ఇప్పుడు ఏమి జరుగుతుందో చూడాలి.

## చిన్నంబావికి ఆసుపత్రి కావాలి!

**– 31 కొత్త ఆసుపత్రుల్లో ఒకటి మండలానికి కేటాయించాలి**

**ప్రజల ప్రాణాలు పణంగా... బీఎస్పీ హెచ్చరిక**

**చిన్నంబావి, మార్చి 14 (ప్రజాజ్యోతి):**
చిన్నంబావి మండల ప్రజల ఆరోగ్య భద్రత కోసం చిన్నంబావి మండల కేంద్రంలో నూతన ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) డిమాండ్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న 31 నూతన ఆసుపత్రుల్లో ఒకదాన్ని చిన్నంబావి మండలానికి కేటాయించాలని బీఎస్పీ నాయకులు స్పష్టం చేశారు.ఈ మేరకు నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఎస్పీ కొల్లాపూర్ నియోజకవర్గ అసెంబ్లీ ఇన్‌చార్జి మునిస్వామి మాట్లాడుతూ... చిన్నంబావి మండలం ఇటీవలే ఏర్పడిన మండలం కాగా, వ్యవసాయం అధికంగా జరిగే ప్రాంతమని తెలిపారు. అయితే మండలంలో సరైన వైద్య సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజల దుస్థితిపామూకాటు, ప్రమాదాలు, ప్రసవాల వంటి అత్యవసర పరిస్థితులు వచ్చినప్పుడు ప్రజలు చికిత్స కోసం కర్నూలు లేదా వనపర్తి పట్టణాలకు వెళ్లాల్సి వస్తోందని చెప్పారు. ఈ పరిస్థితుల్లో సమయానికి వైద్యం అందక ప్రజలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వెంటనే స్పందించాలని నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న 31 నూతన ఆసుపత్రుల్లో ఒక ఆసుపత్రిని చిన్నంబావి మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు వెంటనే చర్యలు తీసుకోవాలని బీఎస్పీ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు మునిస్వామి తెలిపారు.మండల ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య, వెంకటస్వామి, దాసు, ప్రశాంత్, అంజి, మధు తదితరులు పాల్గొన్నారు.



## పరీక్షలకు వెళ్లేందుకు ఎస్ఎస్సి విద్యార్థులకు ఆటో సౌకర్యం కల్పించిన సర్పంచ్

**నర్వ మార్చ్ 14 ప్రజా జ్యోతి**



వేసవి దృశ్య ఎస్ ఎస్ సి విద్యార్థులు పరీక్షలు రాసి తిరిగి రావడానికి ఉచితంగా రెండు ఆటోల సౌకర్యం కల్పించిన లంకాల గ్రామ సర్పంచ్ శివకుమార్ రెడ్డి, ఎస్ఎస్సి బోర్డు పరీక్ష రాసేందుకు విద్యార్థులు ఎండలో కాలినడకన రాకుండా లంకాల గ్రామం నుండి విద్యార్థులు నర్వ గ్రామానికి వచ్చి పరీక్ష కేంద్రాలలో పరీక్షలు రాసి ఊరికి వెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా తన చొరవతో రెండు ఆటోలను కల్పించి విద్యార్థులకు, సహకరించారు ఇందుకుగాను విద్యార్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు

# చిన్నంబావి కేంద్రంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సీ) ఏర్పాటు చేయాలి

- ప్రభుత్వాన్ని కోరిన కురువ చిన్న మల్లయ్య, ఎం. వెంకటేష్
- ఆసుపత్రి లేక ఇబ్బందుల్లో మండల ప్రజలు

108 అంబులెన్స్ ఉన్నా ఆసుపత్రి లేదు -- గ్రామాల వేదన

- అత్యవసరాల్లో 20 కిలోమీటర్ల ప్రయాణం ప్రజల ఆవేదన

-పాముకాటు, ప్రసవాల సమయంలో ప్రాణాపాయం

-బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య

-- సిపిఎం మండల కార్యదర్శి ఎం వెంకటేష్ డిమాండ్




**చిన్నంబావి, మార్చి 14 (ప్రతినిధి):**
చిన్నంబావి మండల కేంద్రంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సీ) ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య, సిపిఎం మండల కార్యదర్శి ఎం వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు చేపడుతున్న నేపథ్యంలో మండల హెడ్‌క్వార్టర్ అయిన చిన్నంబావిలో పిహెచ్‌సీ మంజూరు చేయాలని వారు కోరారు.వారు మాట్లాడుతూ మండల ప్రజలు ప్రస్తుతం కనీస వైద్య సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మండల కేంద్రంలో ఆసుపత్రి లేకపోవడంతో చిన్న జ్వరాల నుంచి అత్యవసర వైద్య చికిత్సల వరకు ప్రజలు ఇతర మండలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యంగా వీపనగండ్ల మండలం సహా దూర ప్రాంతాల ఆసుపత్రులకు వెళ్లాల్సి రావడం ప్రజలకు భారంగా మారిందన్నారు. చిన్నంబావి మండలంలోని పలు గ్రామాలు శ్రీశైలం బ్యాక్‌వాటర్ ప్రభావిత ప్రాంతాల్లో ఉండటంతో ప్రజలు ఇప్పటికే అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రహదారి సౌకర్యాలు కూడా కొంత మేర సరిగా లేకపోవడంతో అత్యవసర సమయంలో రోగులను తరలించడం మరింత కష్టంగా మారుతోందన్నారు.రాత్రి సమయంలో పాముకాటు, ప్రమాదాలు, ఆకస్మిక అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే చికిత్స అందక ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని గ్రామాల ప్రజలు చెబుతున్నారని తెలిపారు. ఆసుపత్రి లేకపోవడంతో రోగులను దాదాపు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆసుపత్రులకు తీసుకెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు.ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలు ప్రసవ సమయాల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. మండలంలో ఆసుపత్రి లేకపోవడంతో ప్రసవాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడం తల్లి--బిడ్డల ప్రాణాలకు ముప్పు కలిగించే పరిస్థితులను తీసుకొస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తే కనీస వైద్య సేవలు అందుబాటులోకి వచ్చి అత్యవసర పరిస్థితుల్లో అనేక ప్రాణాలు కాపాడుకోవచ్చని గ్రామాల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.ఇప్పటికే మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవతో 108 అంబులెన్స్ సేవలు అందుబాటులోకి రావడం కొంత ఉపశమనాన్ని కలిగించినప్పటికీ, మండల కేంద్రంలోనే ఆసుపత్రి ఉంటే ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు.ప్రస్తుతం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య సదుపాయాలను విస్తరించే చర్యలు చేపడుతున్న నేపథ్యంలో చిన్నంబావి మండలానికి నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.సొంత మండలం మంత్రి అయిన జూపల్లి కృష్ణారావు స్పందించి చిన్నంబావి మండల ప్రజల సమస్యను గుర్తించి ఆసుపత్రి మంజూరు చేయాలని గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారని తెలిపారు. మండలంలో ఆసుపత్రి ఏర్పాటు అయితే వేలాది గ్రామీణ ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి వచ్చి అనేక ప్రాణాలు రక్షించబడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## అంగన్వాడి చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ చైర్మన్


**కొల్లాపూర్ మార్చి 14 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ పట్టణంలోని ఉన్న అంగన్వాడి కేంద్రం సెంటర్లలో శనివారం రోజు అంగన్వాడి సెంటర్లు 6 మరియు 7 కేంద్రాల్లో అంగన్వాడి చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న కొల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం ,మరియు వైస్ చైర్మన్ షేక్ రహీం పాషా మరియు 10వవార్డు కౌన్సిలర్ బోరెల్లి మహేష్ , 8వవార్డు కౌన్సిలర్ అన్వర్ పాషా ,19వవార్డు కౌన్సిలర్ కాటమోని లహరి గౌడ్ , 16వ. వార్డు కౌన్సిలర్ పెబ్బేటి శేఖర్ ముదిరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం మరియు వైస్ చైర్మన్ షేక్ రహీం పాషా 10వవార్డు కౌన్సిలర్ బోరెల్లి మహేష్, కౌన్సిలర్లు 8వ. వార్డు కౌన్సిలర్ అన్వర్ పాషా 19వ వార్డు కౌన్సిలర్ కాటమోని లహరి గౌడ్ 16వవార్డు కౌన్సిలర్ పెబ్బేటి శేఖర్ చిన్నారులకు అనప్రాసన్యం మరియు అక్షరబ్యాసం చేయించారు ఈ సందర్భంగా కొల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి సత్యం మాట్లాడుతూ, చిన్నారులకి అన్నప్రాసం మరియు అక్షరబ్యాసం కార్యక్రమం వారి జీవితంలో ఎంతో ముఖ్యమైన ఘటమని అలాంటి గొప్ప ఘటాన్ని ప్రభుత్వ అంగన్వాడి కేంద్రంలో జరగడం ఆ కార్యక్రమానికి మేము ముఖ్య అతిథులుగా రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు చిన్నారులు చిన్నదశ నుండి వచ్చే అలవాట్లు పద్ధతులను వారి జీవితంలో అవే నడవడికగా అవలంభిస్తారు కాబట్టి అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు చదువుపట్ల ఆటలపట్ల మంచి ఆచరణల పట్ల అంగన్వాడి టీచర్లు పిల్లల్ని తయారుచేయాల్సిన బాధ్యతవారిపై వున్నది. అంగన్వాడి కేంద్రంనికి సంబంధించి ఏమైనా అవసరంఉంటే మా దృష్టికి తీసుకరండి అని సూచించారు ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రహీం పాషా ,10వవార్డు కౌన్సిలర్ బోరెల్లి మహేష్ ,8వవార్డు కౌన్సిలర్ అన్వర్ పాషా ,19వ. వార్డు కౌన్సిలర్ లహరి వేణుగోపాల్గౌడ్, 16వ వార్డు కౌన్సిలర్ పెబ్బేటి శేఖర్ పిల్లకి అన్నప్రాసం మరియు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం అంగన్వాడి టీచర్లు కొల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం ని , మరియు వైస్ చైర్మన్ షేక్ రహీం పాషా ని,10వ వార్డు కౌన్సిలర్ బోరెల్లి మహేష్ ని ,8వవార్డు కౌన్సిలర్ అన్వర్ పాషా ని , 19వవార్డు కౌన్సిలర్ కాటమోని లహరి వేణుగోపాల్ గౌడ్ ని ,16వ వార్డు కౌన్సిలర్ పెబ్బేటి శేఖర్ ని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఆయాలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.





## పదవ తరగతి పరీక్ష కేంద్రాల వివరాలు

**మండల విద్యాధికారి ఎంఈఓ**



కొల్లాపూర్ మండల కేంద్రంలో ఎస్ఎస్సి పరీక్ష కేంద్రాల వివరాలు 1 ఆర్. ఐ.డి ప్రభుత్వ పాఠశాలలో 158 / 158 విద్యార్థులు , జిల్లా పరిషత్ హై స్కూల్ గాంధీ మెమోరియల్ లో 220 / 220 విద్యార్థులు, జిల్లా పరిషత్ హై స్కూల్ గర్ల్స్ లో 211 / 211 విద్యార్థులు, సెయింట్ జోసెఫ్ లొ 120 / 120 విద్యార్థులు పరీక్షలు రాసియున్నారు.అలాగే పెంట్లవెల్లి మండలంలో జరిగిన పదవ తరగతి పరీక్ష రెండు సెంటర్లలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర పెంట్లవెల్లి లో 120/120 హాజరయ్యారు.అదేవిధంగా జెట్ ప్రోల్ సెంటర్లో 78/78 హాజరయ్యారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులందరూ కూడా పరీక్షలను సక్రమంగా రాశారని ప్రకటన మండల విద్యాధికారి తెలిపారు.

## జ్యోత్స్న - జగదీష్ నిశ్చితార్థానికి హాజరైన పత్రికా విలేకరులు



**చిన్నంబావి: మార్చి 14 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలో నిర్వహించిన జ్యోత్స్న -- జగదీష్ నిశ్చితార్థ వేడుకకు పత్రికా విలేకరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. తెలంగాణ న్యూస్ లైన్ రిపోర్టర్ లక్ష్మోజీ ఆహ్వానం మేరకు ఆయన కుమార్తె జ్యోత్స్న -- జగదీష్ నిశ్చితార్థ కార్యక్రమంలో పలువురు విలేకరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పత్రికా విలేకరులు నూతన వధూవరులకు ఆశీస్సులు అందజేస్తూ “నిండు నూరేళ్లు చల్లగా సుఖసంతోషాలతో జీవించాలి” అని ఆకాంక్షించారు. ఈ నిశ్చితార్థ వేడుకలో పాతికేయులు వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ పత్రిక విలేకరులు చారకొండ బాబు, ఎస్. శ్రీనివాసులు, ఆంజనేయులు, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బోయిల్లపల్లి టు బొమ్మను పాడు వరకు మధ్యలో ఆగిపోయిన బీటీ రోడ్డును పూర్తి చేయండి

**కోటకొండ ఆటో యూనియన్ నాయకులు రాజు**

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 14 (ప్రజా జ్యోతి)**
నారాయణపేట మండలం బోయిలపల్లి టు బొమ్మనపాడు వరకు మధ్యలో ఆగిపోయిన బిటి రోడ్డు పనులను పూర్తి చేయాలని కోటకొండ చేనేత కార్మికుల మొగ్గల పరికరాల పంపిణీ చేసిన ఎంపీడీకే అరుణకు సందర్భంగా వినతి పత్రాన్ని అందజేశారు కోటకొండ ఆటో యూనియన్ నాయకులు రాజు, కాంట్రాక్టర్ రోడ్డు పూర్తి చేయకుండా మధ్యలోనే పనులను వదిలేయడంతో రోజువారి జీవనంగా బతుకుతున్న ఆటో డ్రైవర్ల పరిస్థితి దారుణంగా తయారైందని రోజు వచ్చే అతి తక్కువ డబ్బులు ఆటో రిపేర్లకే సరిపోవడం లేదని దాంతో బతుకు జీవనం డ్రైవర్లకు కష్టమవుతుందని అన్నారు మీరైనా స్పందించి మధ్యలో ఆగిపోయిన రోడ్డు పనులను పూర్తి చేసి డ్రైవర్లను ఆదుకోవాలని కోరారు



# సీఎం పర్యటనకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు







## డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్

గద్వాల మార్చి 14(ప్రజా జ్యోతి ప్రతినిధి):గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుమారుడి వివాహ మహోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి,పలువురు మంత్రులు,ప్రజాప్రతినిధులు శనివారం గద్వాలలో పర్యటించారు.ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టి కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించింది.ముఖ్యమంత్రి రాక నేపథ్యంలో ఉదయం నుంచే హెలిపాడ్ నుండి కళ్యాణ వేదిక వరకు ఉన్న మార్గమంతా పోలీసులు కట్టుదిట్టంగా భద్రతా బందోబస్తు ఏర్పాటు చేశారు.ముఖ్య కూడళ్ల వద్ద అదనపు పోలీస్ సిబ్బందిని మోహరించడంతో పాటు,కాన్వాయ్ ప్రయాణించే మార్గాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చర్యలను సమర్థవంతంగా అమలు చేశారు.కార్యక్రమ ప్రాంగణం,పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించారు.శనివారం మధ్యాహ్నం సమయంలో ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా గద్వాలకు చేరుకోగా,కలెక్టరేట్ సమీపంలోని హెలిపాడ్ వద్ద జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,జోగులాంబ జోన్ డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్,జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు,పలువురు ప్రజాప్రతినిధులు,అధికారులు ముఖ్యమంత్రిని ఘనంగా స్వాగతించారు.డీఐజీ పర్యవేక్షణలో,జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టిన సమగ్ర పోలీస్ బందోబస్తు కారణంగా ముఖ్యమంత్రి పర్యటన ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా,ప్రశాంతంగా కొనసాగింది.పోలీస్ శాఖ సమన్వయంతో చేపట్టిన భద్రతా చర్యలు,పర్యటన విజయవంతంగా ముగియడంలో ప్రధాన పాత్ర పోషించాయి.

# శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి దేవాలయానికి భక్తుల పూజలు



మల్దకల్ మార్చి 14(ప్రజా జ్యోతి):ఆదిశిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనీ స్వామి వారి మొక్కులు తీర్చుకున్నారు.దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు దేవాలయ సిబ్బంది ఆధ్వర్యంలో స్థానిక మాజీ ఎంపీపీ సత్యారెడ్డి నిర్మించిన అన్నదాన సత్రంలో ముసల్ గౌడ్ ఫిల్లింగ్ స్టేషన్ యజమాని చిన్న నరసింహులు గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదానం పూజలు నిర్వహించి భక్తులకు అన్న దానం చేశారు.ఈ కార్యక్రమంలో బాబురావు,చంద్రశేఖర రావు,వీరారెడ్డి,భక్తులు పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**బిజెపి రాష్ట్ర నాయకులు ముచర్ల జనార్ధన్ రెడ్డి**

**ఊర్కొండపేటలో రూ. 20 లక్షల ఎంపీ నిధులతో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ**

**బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి**

కల్వకుర్తి మార్చ్ 14 (ప్రజా జ్యోతి)

గ్రామాల సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం ఊర్కొండ మండల పరిధిలోని ఊర్కొండపేట గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డి.కె. అరుణ నిధుల నుండి మంజూరైన నూతన సీసీ రోడ్డు పనులకు బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ఘనంగా భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎంపీ అరుణమ్మ గ్రామాల సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని కొనియాడారు. అందులో భాగంగానే ఊర్కొండపేట గ్రామంలోని ప్రజల రవాణా సౌకర్యార్థం 20 లక్షల రూపాయల ఎంపీ నిధులను కేటాయించారని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం రానున్న రోజుల్లో మండల వ్యాప్తంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామన్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్,ఉప సర్పంచ్ రేపాని శ్రీనివాసులు,వార్డు సభ్యులురామాంజనేయులు, బిజెపి మండల అధ్యక్షులు రాజేందర్, నాయకులు అమరచింతల శ్రీనివాసులు,లక్ష్మారెడ్డి, ఆంజనేయులు, ప్రవీణ్ రెడ్డి,ఇతర కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# గో వృషభ కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి దంపతులు







**నాగర్ కర్నూల్ : మార్చ్ 14ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని ఎండబెట్ల గ్రామంలో నిర్వహించిన గో – వృషభ కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డా.కూచుకుల్ల రాజేష్ రెడ్డి,సతీమణి డా.సరిత రాజేష్ రెడ్డి దంపతులకు పాల్గొని గోపూజ నిర్వహించి,గోమాతకు ప్రత్యేక పూజలుచేసి ఆశీర్వాదాలు పొందారు.అనంతరంప్రజలతో కలిసి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర,వైస్ చైర్మన్ బాదం రమేష్,కౌన్సిలర్లు,గ్రామప్రజలు,ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలి.







గద్వాల మార్చి 14(ప్రజా జ్యోతి డివిజన్):ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఏ రంగంలోనైనా రాణించాలంటే విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు.శనివారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.పేద,మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గురుకుల విద్యా సంస్థల్లో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు.ఇంటి వద్ద కన్నా గురుకులాల్లోనే మంచి ఆహారాన్ని అందించడం జరుగుతుందని,విద్యార్థులు గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రస్తుతం పదవ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్నందున విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ప్రతి పరీక్షకు నాలుగైదు రోజులు గ్యాప్ ఉండడంతో విద్యార్థులు బాగా చదివి ఎక్కువమంది 500 కు పైగా మార్కులు సాధించాలని సూచించారు.అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి ప్రార్థనలు చేసి,ఇఫ్తార్ విందులో పాటు విద్యార్థులతో భోజనం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ గురుకులంలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి నుషిత,మైనారిటీ సంఘ నేత అతికూరు రెహమాన్,ప్రిన్సిపల్ భవాని,తదితరులు పాల్గొన్నారు.

# తొలిరోజు 10వ,తెలుగు పరీక్షా ప్రశాంతం







-పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ :14 మార్చ్ ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు శనివారం ప్రారంభం కాగా 60 కేంద్రాలలో నిర్వహించిన పరీక్షల్లో 10,651 విద్యార్థులకు గాను 10,630 మంది పరీక్షలకు హాజరుకాగా 21మంది విద్యార్థులు గైర్హాజరు కాగా తొలిరోజుతెలుగు పరీక్షకు 98.80% హాజరు నమోదు అయ్యిందని డీఈఓ రమేష్ కుమార్ తెలిపారు.అదేవిధంగా ఇదివరకు పరీక్షల్లో తప్పిన ప్రైవేట్ విద్యార్థులు 5 మందికి గాను,నలుగురు హాజరుకాగా ఒక విద్యార్థి గైర్హాజరైనట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు 60 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించగా తొలి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని డిఇఓ రమేష్ కుమార్ అన్నారు.అమ్రాబాద్ మండలం మన్ననూరు సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని జిల్లాకలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరాతీశారు.తాగునీరు,వైద్యశిబిరాన్ని పరిశీలించి, సిబ్బందికి సూచనలు,సలహాలిచ్చారు.తొలిరోజుపరీక్షకు హాజరైన విద్యార్థుల హాజరు పై కలెక్టర్ ఆరా తీయగా పరీక్షా కేంద్రంలో 208 విద్యార్థులకు గాను 207 మంది హాజరయ్యారని ఒక విద్యార్థి గైర్హాజరయ్యారని సి.ఎస్,కలెక్టర్ కు తెలపగా తొలి పరీక్షకు గైర్హాజరైన కారణాలను తెలుసుకోవాలని, సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులు పరీక్షలకు గైర్హాజర్ కాకుండా చూడాలని పరీక్షల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సి.ఎస్,డిఓలను ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా 34 పరీక్ష కేంద్రాలను అధికారులు తొలిరోజు తనిఖీలు చేసారని,నాగర్ కర్నూల్ లో రెండు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయడం చేశానని, జిల్లావ్యాప్తంగా 4 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 34 పరీక్ష కేంద్రాలు తనిఖీ చేసారని తొలి రోజు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని డిఈవో రమేష్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

# లైన్స్ క్లబ్ సేవలు అభినందనీయం







**వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రెటరీ జూలూరి రమేష్ బాబు**
**లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**

**కల్వకుర్తి, మార్చ్ 13 (ప్రజా జ్యోతి):**

లైన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రెటరీ జూలూరి రమేష్ బాబు అన్నారు. శనివారం కల్వకుర్తి ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికుల ప్రాంగణం వద్ద రమేష్ బాబు రాజేశ్వరి దంపతుల వివాహ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణికుల ప్రాంగణం వద్ద ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. లైన్స్ క్లబ్ ద్వారా ప్రతినెల సేవా కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చార్టెడ్ అధ్యక్షులు కల్మిచర్ల రమేష్, లైన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి అధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీధర్, లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల గోపాల్, గుబ్బకిషన్, శ్రీనివాసులు, ప్రకాష్, బాలకృష్ణ, గణేష్, తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ తరగతులు ప్రారంభం

-మార్చి 15 నుంచి సెమిస్టర్ తరగతులు

-ఆది,రెండవ శనివారాల్లో క్లాసులు నిర్వహణ

-విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**నాగర్ కర్నూల్ : మార్చ్ 14ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరిధిలోని ఓపెన్ డిగ్రీ విద్యార్థులకు ద్వితీయ,నాల్గవ,ఆరవ సెమిస్టర్ తరగతులు ఈ నెల15వ,తేదీ ఆదివారం నుండి ప్రారంభం కానున్నాయని కళాశాల ప్రిన్సిపల్ మదన్ మోహన్,అంబేద్కర్ సార్వత్రిక అధ్యయన కేంద్రం సమన్వయకర్త అంజయ్యలు శనివారం ఓప్రకటనలో తెలిపారు.విద్యార్థులు తప్పనిసరిగా తరగతులకు హాజరై సద్వినియోగం చేసుకోవాలని ఇకపై ప్రతి ఆదివారం మరియు రెండవ శనివారం రోజుల్లో తరగతులు నిర్వహించబడతాయన్నారు.మరింత సమాచారం కోసం అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ విద్యార్థులు నెల్లికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోసంప్రదించాలని సూచించారు.



## ఎమ్మెల్యే డా.రాజేష్ రెడ్డి నేటి నియోజకవర్గ పర్యటన వివరాలు



**నాగర్ కర్నూల్ : మార్చ్ 14ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి నేడు (ఆదివారం)11.00 గంటలకు తెల్కపల్లి మండలం లక్నారం గ్రామంలో నూతనంగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారు. 12.00గంటలకు మండలం పెద్దముద్దునూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహప్రవేశలో హాజరై అదే గ్రామంలో జరిగే వివాహ వేడుకలకు హాజరవుతారు. 01.00గంటలకు నాగర్ కర్నూల్ మండలం బొందలపల్లి గ్రామంలో జరిగే వివాహ వేడుకకు హాజరై 02.00 గంటలకు తాడూర్ మండలం తుమ్మలసూగురు గ్రామంలో జరిగే శ్రీవీర నాగమ్మ ఢ ఎల్లమ్మ దేవతల పండుగకుహాజరవుతున్నారు. 3.30 గంటలకు బిజినపల్లి మండలం మంగనూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు.పట్టణ మరియు ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ,యూత్ కాంగ్రెస్, చీూఖ× శ్రేణులు పాల్గొనగలరని ఎమ్మెల్యే కోరారు.

## ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలి

**కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్**
**రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాల సందర్శన**



**కల్వకుర్తి మార్చ్ 14 (ప్రజా జ్యోతి):**

కుల మతాలకతీతంగా ప్రతిఒక్కరు ప్రశాంత వాతావరణంలో పవిత్ర రంజాన్ పండుగను జరుపుకోవాలని కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ కోరారు.రంజాన్ పండుగ రోజున ముస్లీం సోదరులకు నమాజ్ చేసుకోవడానికి ఏర్పాటు చేయవలసిన సౌకర్యాల కోసం శనివారం కల్వకుర్తి మున్సిపాలిటీలోని రెండు ఈద్గాలను మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,లు మస్జిద్ కమిటీ సభ్యులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,లు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఈద్గాలలో ముస్లీం సోదరులకు ఇబ్బందులు తలెత్తకుండా రంజాన్ పండుగా నమాజ్ చేయడానికి మున్సిపాలిటీ తరుపున అన్ని రకాల ఏర్పాట్లు చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,నాయకులు మక్బూల్,గణేష్,సోఫీ,చిత్తారి శ్రీనివాసులు,పాండుయాదవ్,గౌస్,మన్సూర్,ఖయ్యూం, మాసం పాల్గొన్నారు.

### సార తయారీ స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు....

చారకొండ : మండలంలో సార తయారు చేసి విక్రయిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎక్సైజ్ ఎస్ఐ జె. వివేక్ అన్నారు. కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై వివేక్ శనివారం చారకొండలో సారా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వివేక్ మాట్లాడుతూ చారకొండలో నిర్వహించిన దాడుల్లో 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి ఒకరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. శిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని కిరాణం షాపులో తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు. ఎవరైనా సార తయారీకి బెల్లం, పటిక విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై శ్రావణి, కానిస్టేబుల్ మహేష్ నర్శ, భీమమ్మ తదితరులు పాల్గొన్నారు.